**PUBLIC NOTICE**

The General public are hereby informed that my clients Doctor Uday Chavan and Vinay Chavan S/o. Doctor Jaichand Chavan had entered into an agreement of sale with 1)Parne. Karnakar Reddy S/o. Prathap Reddy 2)Garlapati Pavani Reddy W/o. G.Ranjith Reddy and 3) Garlapati Ranjith Reddy S/o. G.Ragava Reddy for purchase of Hospital building with Door No.9-10-3/32 consisting of Cellar, Ground + 3 Floors in Sy. No.32 admeasuring 1436.00 Sq.Yds with builtup area of around 40,000 Sq.Ft situated in ward No.9, block-10, Roshandacula Village, Saroornagar mandal under GHMC, L.B.Nagar circle.

Any one having any claim against above mention property shall contact under signed with all relevant documents with in 7 days from today with their objections. Any claims after 7 days shall not be entertained. The above sale transaction shall be concluded.

MALGAWE'S LAW FIRM
**Sd/- M.V.V Baswaraj**
Advocate.
Ph.No: 9866651234

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE-CUM-ASST. SESSIONS JUDGE AT: L.B. NAGAR**

**O.S. No. 415 OF 2022**

Between:
Komalla Shankaraiah & Others ... Plaintiffs
AND
Vadla Balaiah & Others ... Defendants

**NOTICE**

To,
1. **VADLA BALAIAH,** S/o. Laxmaiah
   Age: Major, Occ: Labour,
   R/o. Genco Godown, Hyderabad
2. **M/s.Vaishnavi Realtors & Developers**
   Office at No.11-4-102/1, Srinivasa Colony
   Saroornagar Village & Mandal, R.R. Dist.
   Rep. by its Managing Director
   Jajula Pandu Goud, S/o. J.Agamaiah
   R/o. Hyderabad.

Please take notice that the Plaintiffs herein had filed the above suit seeking the relief of Declaration of Title and Recovery of Possession in respect of the suit schedule property against the Defendants and the said matter is posted to 30-11-2023 for your appearance. It is submitted that along with the above suit, the Plaintiffs filed IA No. /2023 for granting Ad-interim injunction in favour of the Petitioners against the Respondents from alienating the Petition schedule property and the said IA also posted to 30-11-2023.
Hence, you are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized Counsel for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.
Hence, this notice.

(BY ORDER OF THE COURT)
**Sd/- AKULA MAHESH KUMAR**
Advocate
Indra Dhanush Apartments,
Beside Axis Bank, Road No.2,
Banjara Hills, Hyderabad-034.
Cell: 98489 33536

**CAUTION NOTICE**

It is hereby informed to all the General Public that Smt.Chittoji Prajyothi had fraudulently obtained Registered Gift Settlement Deed Dated 20-04-2021 bearing No.5053/ 2021 in respect of Eastern Part of Plot No.171, admeasuring 178 sq.yds or 148.82 sq.mts, in Sy.No.25 in Ward No.8, Block No.7, situated at Hastinapuram North of Karmanghat Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District and bounded on North: 40 Feet Wide Road, South: Plot No.172, East: 30 Feet Wide Road and West: Plot No.171 Western Part by playing fraud with my client SMT MOTHUKUR SUVARNA.
That being so it is reliably learnt by my client as the said Smt.Chittoji Prajyothi is making hectic efforts to alienate the above said property by suppressing the true and material facts. As such the general public are hereby cautioned not to make any negotiations with regard to above said property with the above said Smt.Chittoji Prajyothi or her agents. Even after this Notice if any person or persons proceeds for the same, they will be doing so at their own risk and consequences

**Sd/- K.FRANCIS, Advocate,**
Plot No.129, SBH Colony
II Venture, L.B.Nagar,
Hyderabad-500074.
Cell: 9866209641



ఆటో కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



నాగోల్ యెగ్గె మల్లేశం గార్డెన్‌లో నిర్వహించిన బీసీ ఉపకులాల ఐక్య వేదిక సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



నాగోల్ జైపురికాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 2 : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. గురువారం హస్తినాపురం డివిజన్ శ్రీ బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. అనంతరం సీపీఎం నాయకుడు యాదయ్య, రాంపల్లి నర్సింహ్మాలు వారి అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీనియర్ నాయకుడు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీను నాయక్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సత్యం చారి, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్,పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి





అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ భారతీ హోలికేరీ

ఎల్బీనగర్, నవంబర్ 2 : ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కోసం అన్ని ఏర్పాట్లు చేసి పకడ్బందీగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతీ హోలికేరీ అన్నారు. గురువారం ఎల్బీనగర్ రిటర్నింగ్ కార్యాలయమైన, ఎల్బీనగర్ జోనల్ కార్యాలయానికి కలెక్టర్ భారతీ హోలికేరీ వచ్చారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని విధాలుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో కలిసి కార్యాలయం సమీపంలో బందోబస్తు, భద్రతా చర్యలను గురించి సమీక్షించారు. రిటర్నింగ్ అధికారి పంకజ, ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఏసీపీ జానకీ రెడ్డి, ఏఈఆర్‌ఓలు దశరథ, రవీందర్, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాహనం తనిఖీ



ఎన్నికల నేపథ్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. చైతన్యపురి చెక్‌పోస్టు వద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేశారు.

–ఎల్బీనగర్, నవంబర్ 2 :

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 2 : ప్రతి ఇంటి గడప, గడపకు వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేయాలని, ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం కర్మన్‌ఘాట్ కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో చంపాపేట,లింగోజిగూడ, హస్తినాపురం డివిజన్ల బూత్ కమిటీ కోఆర్డినేటర్లు, బూత్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బూత్ లెవల్ నాయకులు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటుగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం పనిచేయాలన్నారు. మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, రమావత్ పద్మా శ్రీనివాస్ నాయక్, ఎల్బీనగర్ నియోకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి జక్కా వెంకట్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్‌రెడ్డి, కుంట్లూరు వెంకటేశ్ గౌడ్, దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, సత్యంచారి, రాజిరెడ్డి, మహిళా నేతలు లక్ష్మీ ప్రసన్న, ఆదిలక్ష్మి, రోజారెడ్డి, శ్రీధర్, నర్రె శ్రీనివాస్ కురుమ, ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్, సుంకోజు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

**సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

ఎల్బీనగర్, నవంబర్ 2 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొత్తపేట మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి అన్నారు. గురువారం మోహన్‌నగర్ శృంగేరీ కాలనీ, కొత్తపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు రాగిరి ఉదయ్ గౌడ్, కన్నయ్య ముదిరాజ్, రూపాసింగ్, పద్మతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

**చైతన్యపురిలో..** ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ చైతన్యపురి భవానినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సీనియర్ నాయకుడు సొంటి చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కృష్ణ, తులసీ కృష్ణ, జాన్ కిరణ్, జలందర్, శ్రీనివాస్, పులి కిరణ్, వికాస్, మహిళలు అర్చన, కవిత, అనురాధ, జ్యోతి, తస్లీమ్, లావణ్య , సరళ, అనిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి**

హయత్‌నగర్, నవంబర్ 2 : ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సెవెన్ సీటర్ ఆటో కార్మికుల సంక్షేమానికి తాను ఎల్లవేళలా కృషిచేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం హయత్‌నగర్‌లోని స్వామి శంకర్ ఫంక్షన్ హాలులో సెవెన్ సీటర్ ఆటో యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, చెన్నగోని రవీందర్ గౌడ్, సెవెన్ సీటర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు పంతంగి లింగస్వామి, గౌరవ అధ్యక్షుడు కాటెపాక బాబురావు, ప్రధాన కార్యదర్శి కట్ట వెంకటేశ్ ముదిరాజ్, కోశాధికారి ఆవుల రామలింగయ్య, పగిళ్ల మల్లేశ్, గోదా లక్ష్మారెడ్డి, శ్రీను, యాదయ్య, జిల్లా బాబు పాల్గొన్నారు.

**కమలానగర్‌లో...** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించాం..**


మన్సూరాబాద్, నవంబర్ 2: సంవత్సరాల తరబడిగా ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సాయినగర్‌కాలనీలో కాలనీవాసులతో పాటు సీనియర్ సిటిజన్స్, పరిసర ప్రాంతాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. అదేవిధంగా జైపురికాలనీ బస్తీవాసులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో, యెగ్గె మల్లేశంకురుమ గార్డెన్స్‌లో నిర్వహించిన బీసీ ఉపకులాల ఐక్యవేదిక సమావేశానికి ఎమ్మెల్యే హాజరై కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.



శృంగేరీ కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, కన్నయ్య ముదిరాజ్



సుధీర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్



కమలానగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, శ్రీనివాస్